ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన **తేది: 04-03-2017**

ప్రజల భాగస్వామ్యంతో గజ్వేల్ నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తయారు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన గజ్వేల్ పట్టణంలో శుక్రవారం ముఖ్యమంత్రి పర్యటించారు. అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రగతి భవన్ లో సిఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు అందుతున్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు కూడా అందుతుందని సిఎం స్పష్టం చేశారు. విద్య, వైద్య రంగాల్లో పురోగతి సాధిస్తున్నామని వెల్లడించారు. గజ్వేల్ హాస్పిటల్, ఇంటిగ్రేటెడ్ ఆఫీసెస్ కాంప్లెక్స్ నిర్మాణంలో వేగం పెంచాలని సూచించారు. బస్టాండ్ వెనుక భాగంలో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణం జరపాలని, బస్టాండ్ ను అభివృద్ధి చేయాలని సిఎం చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ఇంకా ఏ పనులు కావాలనే విషయంలో ఈ నెల 6న ప్రగతి భవన్లోని జనహితలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు సిఎం వెల్లడించారు.

మంత్రులు శ్రీ టి. హరీష్ రావు, శ్రీ సి. లక్ష్మారెడ్డి, ఎంపి శ్రీ ప్రభాకర్ రావు, కలెక్టర్ శ్రీ వెంకట్రామ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీ హన్మంతరావు, మాజీ ఎమ్మెల్యే శ్రీ టి. నర్సారెడ్డి, డిసిసిబి చైర్మన్ శ్రీ దేవేందర్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ శ్రీ ఎలక్షన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీ జి. భాస్కర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ గోపాలరావు, నాయకులు శ్రీ టి. రాంరెడ్డి, డాక్టర్ యాదవరెడ్డి, శ్రీ ఎన్. యాదగిరి, శ్రీ నరేందర్ రెడ్డి, శ్రీ ఎం.భూమ్ రెడ్డి, శ్రీ కె.రాజిరెడ్డి, శ్రీ టి. ముత్యాలు, శ్రీ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఆర్ఓ టు సిఎం